Vol/సంపుటి: 1 | No./సంచిక: 339 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in ఆదివారం, 09 జూలై 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

కేంద్ర విధానాలతోనే అభివృద్ధి

బీజేపీతోనే తెలంగాణకు భవిష్యత్తు: మోడీ

- దేశంలోని అవినీతిపరుల్లో కేసీఆర్ నం.1
- అవినీతిపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలు
- లిక్కర్ స్కాంతో ఢిల్లీ వరకు..
- బీఆర్ఎస్‌పై విరుచుకుపడిన ప్రధాని మోడీ

హన్మకొండ జూలై 8 (యదార్థవాది) తెలంగాణలో అబ్‌కీ బార్ బిజెపి సర్కార్ నినాదాన్ని ప్రధాని మోడీ ఇచ్చారు. అవినీతి ప్రభుత్వాన్నిపారద్రోలి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కదలాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ అవినీతి ఢల్లీవరకూ పాకిందంటూ ఢల్లీలిక్కర్ స్కాంను ఉద్దేశించి ఎమ్మెల్సీ కవితపై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు చేశారు. ఎక్కడైనా అభివృద్ధి కోసం రాష్టాలు కలిసి పనిచేస్తాయని కానీ అవినీతి కోసం తెలంగాణ, ఢల్లీరాష్టాలు కలిసి పని చేస్తున్నాయన్నారు. దీని కోసమేనా యువత ఆత్మ

మిగతా 2లో..

కెసిఆర్ ను బహిష్కరించనున్న ప్రజలు

- మోడీ సభను ఎందుకు బహిష్కరించారో చెప్పాలి
- హన్మకొండ సభలో కిషన్ రెడ్డి

2లో..

మోడీకి ముఖం చూపించలేని కెసిఆర్

- సభకు వస్తే అభివృద్ధి పనులు కనిపించేవి
- హన్మకొండ సభలో బండి విమర్శలు

ఏజెన్సీల బూచితో భయపడే వాళ్ళం కాదు

తెలంగాణకు వచ్చినప్పుడల్లా అవాకులు చవాకులే..

ప్రధాని విమర్శలపై మండి పడ్డ కేటీఆర్

హైదరాబాద్ జూలై8(యదార్థవాది) దేశ చరిత్రలోకే అత్యధిక నిరుద్యోగం సృష్టించిన విఫల ప్రధాని మోడీ అని మంత్రి కేటీఆర్ విమర్శించారు. వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని ప్రసంగంపై కేటీఆర్ స్పందిస్తూ ప్రతివిమర్శలు చేశారు.కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రాష్ట్ర ప్రజల 45 ఏళ్ల కల. గుజరాత్‌కు ప్రధాని రూ.20వేల కోట్లతో లోకోమోటివ్ ఫ్యాక్టరీ ఇచ్చారు. ఇక్కడ రూ.520 కోట్లతో రైల్వే వ్యాగన్ రిపేర్ షాప్ పెట్టడం రాష్ట్ర ప్రజలను అవమానించడమే అవుతుంది. దేశ చరిత్రలోకే అత్యధిక నిరుద్యోగం సృష్టించిన విఫల ప్రధాని మోడీ అంటూ విమర్శలు చేశారు. కేంద్రం పరిధిలో 16 లక్షల ఖాళీలను ప్రధాని మోడీ భర్తీ చేయలేదు. తెలంగాణలో 2.20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను నింపిన మాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బిల్లులను ఆమోదించకుండా వర్సిటీల్లో ఖాళీల భర్తీని గవర్నర్ ఆపుతున్నారు. బిల్లులను అడ్డుకుంటున్న గవర్నర్‌కు ప్రధాని మోడీ ఒక మాట చెబితే బాగుండేదన్నారు. 15 వేల మంది స్థానికులకు ఉద్యోగాలిచ్చే బయ్యారం ఫ్యాక్టరీ గురించి ఒక్క మాట కూడా ప్రధాని మాట్లాడలేదు. నల్ల చట్టాలతో 700 మంది రైతులను పొట్టన బెట్టుకున్న ప్రధాని వ్యవసాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ఏజెన్సీల బూచి చూపించి ప్రధాని చేసిన హెచ్చరికలకు మేం భయపడమని కేటీఆర్ విమర్శించారు.ప్రధాని మాదిరిగా అబద్ధాలు చెప్పాలంటే చాలా ధైర్యం కావాలి. కార్పొరేట్ మిత్రులకు 12.5 లక్షల కోట్లు రుణాలు మాఫీ చేసిన మోడీ, దేశంలోని రైతుల రుణాలన్నింటినీ మాఫీ చేసే అవకాశం ఉన్నా, ఎందుకని ఇప్పటిదాకా ఆ దిశగా నిర్ణయం తీసుకోలేదో చెప్పాలన్నారు. తెలంగాణలోని జాతీయ రహదారి ప్రాజెక్టులు, నూతన రైల్వే లైన్ల ఏర్పాటు, రైల్వే లైన్ల బలోపేతం వంటి అన్ని రకాల డిమాండ్లను మోడీ పక్కన పెట్టారు. తెలంగాణ పట్ల ఆయన ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని, వివక్షను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. సరైన సమయంలో బిజెపికి గుణపాఠం చెప్పడం ఖాయం అని

మిగతా 2లో..

వైఎస్సార్ సేవలను స్మరిస్తూ రాహుల్ గాంధీ ట్వీట్

రాహుల్‌కు షర్మిల థ్యాంక్స్

అమరావతి జూలై8 (యదార్థవాది) దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా ఆయనను స్మరిస్తూ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు నా నివాళులు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనికత కలిగిన నాయకుడు. ఎప్పటికీ గుర్తుంచుకోదగిన వ్యక్తి అని రాహుల్ ట్విటర్ వేదికగా తెలిపారు. దీనిపై వైఎస్సార్‌టీపీ అధినేత్రి, వైఎస్ కూతురు షర్మిల స్పందించారు. రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్‌ను గుండెలో పెట్టుకున్నందుకు థాంక్స్ చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ మీ ఆప్యాయతతో కూడిన మాటలకు థాంక్యూ రాహుల్ గాంధీ. మీ నాయకత్వంలో ఈ దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నమ్మి తెలుగు ప్రజల సేవలో మరణించిన నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వైఎస్సార్. ఆయన సంక్షేమాన్నే ప్రస్తుతం దేశమంతా అవలంబిస్తోంది. డాక్టర్ వైఎస్సార్ మీ గుండెల్లో చిరస్థాయిగా నిలిచినందు కు ధన్యవాదాలు సర్ అని షర్మిల ట్విటర్ వేదికగా పేర్కొన్నారు.

బోనాలకు ఏర్పాట్లు పూర్తి

15కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

ప్రైవేటు దేవాలయాలకు ఆర్థిక సాయం : తలసాని

హైదరాబాద్ జూలై 8(యదార్థవాది) ఈ నెల16 వ తేదీన నిర్వహించే ఓల్డ్ సిటీ ఆషాడ బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. శనివారం ఓల్డ్ సిటీకి చెందిన ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు 16 వ తేదీన జరిగే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే ఆలోచనతో వివిధ

మిగతా 2లో..

నాకు అబద్ధాలు చెప్పడం రాదు

- బీమా పరిహారం రూ.1,117 కోట్లు పంపిణీకి శ్రీకారం
- రాష్ట్రవ్యాప్తంగా 10.2 లక్షల మంది రైతులకు లబ్ది
- ఏటా మూడు విడతల్లో వైఎస్సార్ రైతు భరోసా
- వైఎస్సార్ రైతు దినోత్సవంలో జగన్

అనంతపురం జూలై 8(యదార్థవాది) దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుల ఖాతాల్లో పంట బీమా పరిహారం జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో వైఎస్సార్ రైతు దినోత్సవంలో పాల్గొన్నారు. 2022 ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు లబ్ది కలిగిస్తూ బీమా పరిహారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బహిరంగసభలో సీఎం మాట్లాడారు. బీమా పరిహారం రూ.1,117 కోట్లు పంపిణీకి శ్రీకారం చుట్టామని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా 10.2 లక్షల మంది రైతులకులబ్ది చేకూరనుందని తెలిపారు. ఐదేళ్లలో చంద్రబాబు బీమా పరిహారంగా రైతులకు చెల్లించింది కేవలం రూ.3,411 కోట్లు మాత్రమేనని జగన్ తెలిపారు. మేము అధికారంలోకి వచ్చాక

మిగతా 2లో..

తండ్రి సమాధి వద్ద జగన్ దంపతులు నివాళులు

విడివిడిగా వచ్చిన జగన్, షర్మిల

2లో..

వైసీపీ అనుబంధ విభాగంగా

పోలీస్ వ్యవస్థ

ప్రతి చోటా ప్రభుత్వ టెర్రరిజం

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

అమరావతి జూలై8 (యదార్థవాది) రాష్ట్రంలో రోజుకో ఘోరం. ప్రతి చోటా ప్రభుత్వ టెర్రరిజం కనిపిస్తోందని ప్రభుత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. రోడ్డడిగిన కానిస్టేబుల్ సస్పెన్షన్, పెన్షన్ అడిగిన మహిళపై కేసు, వస్త్ర వ్యాపారులపై వైసీపీ రౌడీల దాడి ఘటనలను ఖండిస్తూ చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. బకాయిలు చెల్లించాలని కోరినందుకు ధర్మవరానికి చెందిన చేనేత వర్గ వస్త్ర వ్యాపారులపై విజయవాడలో వైసీపీ గూండాలు అమానుష దాడికి పాల్పడ్డారు. బాధితులను నగ్నంగా వీడియోలు తీసి వికృతానందం పొందారు. రోడ్డు వేయమని ఉప ముఖ్యమంత్రిని అడిగిన పాపానికి చిత్తూరు జిల్లాలో దళిత వర్గానికి చెందిన కానిస్టేబుల్‌పై కేసు పెట్టారు. సస్పెండ్ చేశారు. ప్రకాశం

మిగతా 2లో..

బోనాలకు ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజ్ తరువాయి..

దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రభుత్వం 15 కోట్ల ధూపదీపనం విడుదల చేసిందని వివరించారు. ఓల్డ్ సిటీలో ని దేవాలయాలకు ఈ నెల 10, 11 తేదీల్లో ఆర్థిక సహాయం చెక్కులను అందజేస్తామని అన్నారు. ప్రపంచలో దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు.బోనాల ఉత్సవాల నిర్వహకులు ఏర్పాట్లపై అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షులు భాస్కర్, మాజీ అధ్యక్షులు గాజుల అంజయ్య, రాకేశ్ తివారి, మయ ముదిరాజ్, రాజరత్నం, సదానంద్ ముదిరాజ్, మధు గౌడ్, వెన్నం రాజ్, వీరేంద్ర ముదిరాజ్, గాజుల గన్నర్, రాందేవ్ కుమార్ అగర్వాల్, మింటు తివారి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అనుబంధ విభాగంగా పోలీసు వ్యవస్థ

మొదటిపేజ్ తరువాయి..

జిల్లాలో పించను డబ్బు అడిగిన వితంతు మహిళ పై కేసు పెట్టారు. రోజుకో ఘోరం ప్రతి చోటా ప్రభుత్వ బెదిరింపు. ఇదీ రాష్ట్రంలో పరిస్థితి. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసు శాఖను వైసీపీ అనుబంధ విభాగంగా మార్చిన దుర్గితి ఈ వరి స్థితికి కారణం. ఈ ప్రభుత్వానికి తమ పోకడలపై ప్రజలు ఏమనుకుంటారో అని లేదు సమాజం గమనిస్తోందనీ లేదు. ఈ వైసీపీ ప్రభుత్వ పాపాలకు ప్రజలు తిరుగులేని గుణపాఠం చెప్పడం మాత్రం భాయం అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

రాష్ట్ర కల్లుగీత చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్

వలిగొండ జూలై 8(యాదార్థవాది) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గౌత్తపల్లి గ్రామం ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి మృతి చెందిన కమ్మగాని శ్రీను కుటుంబాన్ని శనివారం రాష్ట్ర కల్లుగీత కార్మిక సొసైటీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 2.5 వేల రూపాయల చెక్కును ఆ గ్రామ సర్పంచ్ గూదూరు కవితాంత్ రెడ్డి అంద జేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గూదూరు శ్రీధర్ రెడ్డి, కాటిపల్లి వెంకటరం గంద దానయ్య, కల్లూటి సైదులు, కలుకూరి నరసింహ, గోపాల్ జోగు యాదయ్య, వెంకటరెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రి సమాధి వద్ద జగన్ దంపతుల నివాళులు

కడప జూలై 8(యదార్థవాది) వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయకు చేరుకుని వైఎస్సార్‌కు నివాళులర్పించారు. శనివారం అనంతపురం జిల్లా పర్యటన ముగించుకుని నేరుగా సీఎం జగన్ ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్నారు. సీఎం జగన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, తల్లి వైఎస్ విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. అంతకుముందు ఉదయం వైఎస్సార్‌సీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తన తండ్రి సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం అక్కడి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ షర్మిల కొడుకు రాజారెడ్డి, కూతురు అంజలి, దివంగత జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతి , టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సతీమణి సుధలత తదితరులు పాల్గొన్నారు. నివాళులు అర్పించిన తర్వాత షర్మిల హైదరాబాద్ వెళ్లిపోయారు. పెారలలో బహిరంగసభలో ప్రసంగించనున్నారు. ప్రతి సంవత్సరం జగన్, షర్మిల కలసి వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొనేవారు. ఈసారి మాత్రం ఒకరొకరకు ఎదురు పడకుండా, ఎవరికి వారే వేర్వేరు సమయాల్లో నివాళులర్పించేలా ప్లాన్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. సీఎం జగన్ మూడు రోజుల కడప జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం జగన్ 9న తేదీ ఉదయం 9.20 గంటలకు గండిపేట చేరుకుంటారు. గండిపేట వద్ద ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వ్యూ పాయింట్‌ను పరిశీలిస్తారు. ఆ తర్వాత సీఎం జగన్ పులివెందుల చేరుకుని సూతనంగా నిర్మించిన మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం పులివెందుల, రాతికోట చేరుకుని నగరవనాన్ని జగన్ ప్రారంభించనున్నారు. అక్కడ నుంచి గరండాల రివర్ ఫ్రంట్ చేరుకుని కెనాల్ డెవలప్‌మెంట్ పీజ్ 1 పనులను ప్రారంభించనున్నారు. పులివెందులలోని నూతనంగా నిర్మించిన వైఎస్సార్ ఐసోలేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. అదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పులివెందులలో వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమికి ప్రారంభోత్సవం చేయనున్నారు. కార్యక్రమం అనంతరం ఇడుపులపాయ చేరుకోనున్నారు. జూలై 10వ తదియం 9 గంటలకు ఇడుపుల పాయ నుంచి బయలుదేరి జగన్ కడప చేరుకోనున్నారు. కడప పట్టణంలోని రాజీవ్ మార్గ్, రాజీవ్ పార్కుతో పాటు పలు అభివృద్ధి పనులుకు ప్రారంభించనున్నారు. అనంతరం కడప నుంచి కొప్పర్తికి జగన్ బయలుదేరి వెళ్లనున్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో అల్ టిక్స్ యూనిట్‌ను ప్రారంభించనున్నారు. అక్కడ పలు పారిశ్రామిక యూనిట్లకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కొప్పర్తి నుంచి కడప చేరుకుని అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు సీఎం జగన్ ఇడుపల్లి నివాసానికి చేరుకోనున్నారు.

కెసిఆర్ ను బహిష్కరించ నున్న ప్రజలు

చున్నకొండ,జూలై 8(యదార్థవాది) వరంగల్ నభ సాక్షిగా కేసీఆర్‌పై యుద్ధం ప్రకటిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండింటికీ దేశంలో భవిష్యత్ లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. మోదీ పర్యటనను అధికార పార్టీ ఎందుకు బహిష్కరించిందో చెప్పాలన్నారు. వరంగల్‌లో మూడు వేల మందికి పైగా ఉద్యోగులు పస్తాయి. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పెడతుంటే, దానికి వ్యతిరేకంగా భాయ్ కాట్ చేశారా అని సమాధానం చెప్పాలి. జాతీయ భహారాలను దార్లా తెలంగాణ అభివృద్ధి కోసం ప్రాణంలోత్కాలు చేయడానికి వస్తే భాయ్‌కాట్ చేశారా అని ప్రశ్నించారు. అరువేల కోట్లతో రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ పెట్టినందుకు బహిష్కరిస్తున్నారా అని ప్రశ్నించారు. హైదరాబాద్ నుంచి రెండు వందేభారత్ ట్రైన్‌లు ప్రారంభించడానికి వస్తే బహిష్కరిస్తున్నారా అని చెప్పాలి. ఈ రాష్ట్రంలో ఎవరిష్టాన భాయకాట్ చేయాలంటే ముందుగా కల్వకుంట్ల కుటుంబాన్ని బాయ్‌కాట్ చేయాలన్నారు. ఈ రాష్ట్రానికి కాపురా కుక్కలా తంతాన్న వ్యక్తి దళితులకు మోసం చేసినందుకు బాయ్‌కాట్ చేయాలి. మూడు ఎకరాల స్థలం ఇవ్వకుండా మోసం చేసినందుకు దళిత సమాజం కేసీఆర్ భాయ్‌కాట్ చేయసుంది. నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు తెలంగాణ యువత, నిరుద్యోగులు బహిష్కరించనున్నారు. పేపర్ లీక్ చేసిన మా చేతకాని తనం వల్ల నిరుద్యోగ యువత జీవితాంతో ఆడుకున్నారు మజ్జ సంస్థలను పెంచి పోషించి నందుకు తెలంగాణ సమాజం బహిష్కరించాలి. పరువులు ఉండాలని సూచించారు మోదీ. కుటుంబ పార్టీల పాలనలో తెలంగాణ కూరుకు పోకుండని ఏనాడు అని కోరేదన్నారు మోదీ. కుటుంబ పార్టీల దీవనని మొత్తం అవినితి మయమే అన్నారు. జనాల సొమ్మన్నా బీఆర్ఎస్ ప్రభుత్వం పమ్ముచేసిందన్నారు. తొమ్మిది ఏళ్లగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరో పించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చాలా పెద్ద పెద్ద మాటలు చెప్పారని ఎన్నో ఉద్యోగాలు ఇస్తానని చెప్పారని అవన్నీ అబద్ధాలు ఇప్పటి నిరుద్యోగులను అన్నారు. టీఎస్‌పీఎస్‌సీ స్కామ్ గురించి అందరికీ తెలుసునన్నారు. తెలంగాణలో 12 పరీక్షలోత్ ఉన్నత పదవుల తొక్కిపెట్టారని మోదీ అన్నారు. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌తో ఆటవిడిపిస్తున్నారని ఆరోపించారు. పరీక్షలో మూడు వేల టీచర్ పోస్టులు భాగీగా ఉన్నాయన్నారు. నిరుద్యోగులకు మూడు వేల భృత ఇస్తానని హామీ ఇచ్చారని ఆరి ఇప్పటిదాకా మోసం చేస్తున్నారని ఆరో పించారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. రైతులకు లక్ష రూపాయలకు రుణమాఫీ చేస్తామని చెప్పి అది కూడా చేయలేదన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ లకు కేంద్రం నేరుగా నిధులు ఇస్తోందని తెలిపారు మోదీ. గ్రామాభివృద్ధి కోసం ఎన్నో పనులు కేంద్రం చేస్తోంద న్నారు. గ్రామాలకు ఆదాయం పెంచేందుకు ఎన్నో చర్యలు చేపట్టా మన్నారు. చమ్ము ధాన్యాల ఎంఎస్‌పీ పెంచామన్నారు. దేశవ్యాప్తంగా పేద మొగా టెక్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాని వివరించారు. అందులో ఒకటి తెలంగాణకు కేటాయించామన్నారు. చరిత్రలు, బలీన వర్గాలకు తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తోం దన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులపై సవతి తల్లి ప్రేమను చూపేవని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి విషయంలో బీజేపీ సర్కారు ఆలోచనల మార్పులకు నాంది పలికిందని అన్నారు. ఆసేక వికలన్న సూత్ర్, ఏర్పాటు చేశామని చెప్పారు. పచ్చ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పత్ర లేకుండా చేస్తామన్నారు. కర్ఫిలంగా పచ్చ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని చెబుతూ సభకు వచ్చిన వారికో నినాదాల చేయించారు. అరికే చార్ బిజెపి సర్కార్ అంటూ నినాదం చేశారు. ఈ కార్యక్ర మంలో కేంద్ర మంత్రి నిశిత్ గడ్కరీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీకి ముఖం చూపించలేని కెసిఆర్

మనుమకుకొండ,జూలై 8 (యదార్థవాది) మోదీని ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వచ్చారని విమర్శించే వారికి ఇక్కడికి వస్తే అభివృద్ధి పనులు కనుమేసేని టిజెపి ఫార్టి అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఇక్కడ రూ దారుల నిర్మాణికి చేస్తున్న పనులు కనిపించేవన్నారు. ఏ మొహం పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వస్తారని చాలా మంది ప్రశ్నించారని అయితే ఆరువేల కోట్లు అభివృద్ధి పనులు శంకుస్థాపనకు వచ్చారని ఏంబీ బండి సంజయ్ అన్నాడు . కేంద్రం చేపట్టే విధుల ప్రాజెక్టుల వివరాలు చెబుతూ వాటిని ఇస్తున మొహం పెట్టుకొని మోదీ ఈ వరంగల్ వచ్చారని అన్నారు. మరి కేసీఆర్ ఎందుకు రాలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏం చెప్పుకోవాలో మొహం చెల్లకే కేసీఆర్ ప్రధాని మోదీ టూరీను బహిష్కరించారని ఆరోపించారు. హనుకొం డలో జరిగిన మాటింగ్‌లో ఎంపీ బండి సంజయ్ భాపీ ద్యేగంతో ప్రసగించారు. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేసే ముఖం పెట్టుకుని మోదీ వచ్చా దన్నారు. అందుకే కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని రాలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. జై మోదీ నినాదాలు చేసిన వ్యక్తు లకు సవిశాలు, నేతలు నిలబడారు. కిషన్ రెడ్డి నాయక త్వంలో రాబోయే ఎన్నికల్లో రాచరాజ్యం స్థాపిస్తాను న్నారు. తనకు భారతీయ జనతాపార్టీ దాతల అకాశాలు ఇచ్చిందని మోదీ లాంటి వ్యక్తి కింద్లో పనిగే చాలా అనుకునే వ్యక్తి నాయక త్వంలో పనిచేయడానికి ఇష్టపడతానని అన్నారు. తనకు భారతీయ జనతాపార్టీ దాతల అకాశాలు కల్పించిన బీజేపీ తాతీయ అధ్యక్షు డు కేసీ నడ్డాకు సంజయ్ కృతజ్ఞ తలు తెలిపారు. తనను ఎంపీగా గెలిపించిన కరీంనగర్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక్కడి కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ విజయం కోసం కృష్ణ చైదాసన్ సభా వేదికగా సంజయ్ పిలుపు నిచ్చారు. ప్రపంచమే బాగ్‌గా గర్తించిన ప్రధానమంత్రి మోదీ తెలంగాణ పర్య టనకు వచ్చినప్పటళ్లా కేసీఆర్‌కు ఏదో సమస్య వస్తుంద న్నారు. ఓసారి జ్వరమని. ఇంకోసారి కరోనా అని సాకులతో పర్యటనకు దూమ్మా కొదుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తి వెమ్మల్లో రక్తం పచ్చలా కై మోదీ నినాదం చేయాలని సంజయ్ కోరారు. అక్కడి వారంతా నిలబడి ప్రజలకు కూడా వినుకోని నిర్ఘాంతకు కమిలో పైకి చేతులు విజ్ఞప్తి చేశారు. కల్వకుంట్ల కుటుంబ పాలన నుంచి ప్రజలకు కూడా విముక్తి కొరుకుంటున్నారని అభిప్రాయ పడ్డారు. ఈ పరిస్థితుల్లో కొందరు పగగట్టుకొని బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. కాంగ్రె స్, బీఆర్ఎస్ మాత్రమే లోపాయికారి ఒప్పందం తో రాజకీయం చేస్తున్నాయన్నారు. మూడోస్థాన పీఠం ఎవరి బాలలో కొసాగుతున్నారన్నారు. మోదీ వల్ల అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేయడం శుభపరిణామమన్నారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు.

ఏజెన్సీల బూచితో భయపడే వాళ్ళం కాదు

మొదటిపేజీ తరువాయి...

కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ సభలో రాష్ట్ర ప్రభుత్వంపై అవాకులు, చవాకులు పేలారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. 9 ఏళ్లలో దేశ యువత కోసం చేసిన ఒక్క మంచి పనైనా ప్రధాని చెప్పే ధైర్యం,దమ్ము లేవని ఎద్దేవా చేశారు.ప్రధాని మంత్రి మోదీ స్పీచ్ మొత్తం అసత్యంతో కొసనిగించారని అన్నారు. తెలంగాణకి వచ్చిన ప్రతిసారి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం పైన అవాకులు చవాకులు పేలడం, అసత్యాలు మాట్లాడడం అలవాటుగా మారిందని కేటీఆర్ అన్నారు. మన రాష్ట్రానికి ఏం చేయగలరో చెప్పకుండా, ఉనన్నాసం ఇచ్చి వెళ్లడం పరిపాటిగా మారిందన్నారు.గత తొమ్మిది ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని గుర్తుంచుకుని, బీజేపీ నిరంకుశ వైఖరిని గుర్తుంచుకొని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని రాష్ట్రం నుంచి తన్ని తరిమేసేరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బయ్యారంలో స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటు చేయలేదు. సింగిల్ ఆర్ట్రారేషన్ ఆఫ్ ఇండియా సిసిఇ పేరు ప్రారంభం కాలేదు. రాష్ట్రంలోని జాతీయ రహదారి ప్రాజెక్టుల నుంచి మొలుబొని, సూతన రైల్వే లైన్లు ఏర్పాటు, రైల్వే లైన్ల బలోపేతం వంటి అన్ని రకాల డిమాండ్లను కేంద్రం పక్కన పెట్టడం రాష్ట్రంపై ప్రధానమంత్రి పరదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. యువతకు బంగారు కాలం అని చెబుతున్న మోదీ తొమ్మిది ఏళ్లలో యువతకు చేసిన ఒక్క మంచి పని అంటే చెప్పాలన్నారు. దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగం పెరిగిందని ప్రశ్నిస్తే, పకోడీలు వేసుకోవడం కూడా ఉద్యోగమే అంటూ అవమానిస్తే చేసిన వ్యక్తి ప్రధాని మంత్ర మోదీ అన్నారు. లక్షలాది ఉద్యోగాలను అందించే బలిష్ఠర్ ప్రాజెక్టును ప్రభుత్వంలోకి రాగానే ప్రధాని మోదీ రద్దు చేశారని, ఈ మోసాన్ని ఎన్నటికీ తెలంగాణ యువత మరిచిపోదన్నారు. పిట్ట బెదిరింపులతో కలవరపడే ప్రభుత్వం, నేతలు తామ కాదన్నారు. కుటుంబ పాలన గురించి, అవినీతి గురించి మోదీ మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించడం కంటే దారుణం అన్నారు కేటీఆర్. పలు రాష్ట్రాల్లో బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కేంద్ర కేబినెట్ లో మంత్రులుగా ఉన్నారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబంగా, తెలంగాణ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి, అందరి అభి వృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతోందన్నారు.

నాకు అబద్ధాలు చెప్పడం రాదు : జగన్

మొదటిపేజ్ తరువాయి..

రైతులకు చెల్లించింది రూ. 7,802 కోట్లు అన్నారు. ఏ ఒక్క రైతుకు ఇవ్వంది కలగకుండా ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రీమియం కట్టామన్నారు. ప్రతి పేట మూడు విడతల్లో వైఎస్సార్ రైతు భరోసా అందిస్తున్నాం. నాలుగేళ్లలో కోటిపుర రైతులకు రూ.30 వేల 985 కోట్లు రైతు భరోసా ఇచ్చామన్నారు. గ్రామసెాయిలోనే ఆర్బికేలు తీసుకొచ్చి రైతులకు సేవలు అందిస్తున్నామని జగన్ గర్వ చేశారు. బద్దేలో చంద్రబాబు రైతులకు అరకొర గా బీమా దబ్బులు చెల్లించారు. చంద్రబాబు గజ దొంగ మూఠా మొసలి కన్నీరు కారుస్తోందని మండిప డ్డారు. కరువు పచ్చిగా చంద్రబాబు ప్రభుత్వంలో పరపాలన అవ్యవస్థను ఆరోపించారు. విశ్వస మొరలు పంత అమ్మకం చరుకు ఆర్బికే కూసంలో రైతుకు తోడుగా ఉంటూన్నామని సీఎం తెలిపారు. ఏ సీజన్‌లో పంటనష్టం జరిగినా ఆ సీజన్ ముగియక ముందే పరపోరం అంరిస్తున్నామన్నారు. సున్నా వడ్డీకే రైతులకు రుణాలు అంరిస్తున్నాం. సున్నా వడ్డీ రుణాల్లో ఏపీ అగ్రగామిగా ఉందన్నారు. రైతులకు ఎప్పటికీ ఉచిత విద్యుత్ ఇవ్వలా విద్యుత్ కొసగోలు ఒప్పందం చేసుకున్నాం. చుక్కల భూములకు సంపూర్ణ భూహక్కు కల్పించాం. పకుపల కోసం 340 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశాం. పాడి రైతులకు ఆదాయం వచ్చేలా అమూల్‌ను తీసుకొచ్చాం అని సీఎం తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర కోసం మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని జగన్ ప్రకటిం చారు. ధాన్యం కొసగోళ్ల కోసం నాలుగోళ్లలో రూ.58,767 కోట్లు ఖర్చు చేశాం. ఇతర పంటల కొసగోళ్ల కోసం మరో రూ.7,633 కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గగడిపూళ్లే తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అంరిస్తున్నామని తెలిపారు. మనకు పాడిపంటలు ఉండే పాలన కావాలా? లేక గత్యు, తోడేలు ఉండే పాలన కావాలా? అని రైతులు ప్రశ్నించారు. రైతు రాజ్యం కావాలా? రైతులను మోసం చేసే పాలన కావాలా? రైతు రాజ్యం కావాలా? రైతులను మోసం చేసే పాలన కావాలా? అని రైతులు ప్రశ్నించారు.

జగన్ ప్రశ్నించారు. రైతుకు తోడుగా ఆర్బికే వ్యవస్థ కావాలా? దళారీ వ్యవస్థ కావాలా?, పేదల ప్రభుత్వం కావాలా? పెత్తందారుల ప్రభుత్వం కావాలా?, ఏ ప్రభుత్వం కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని పిలు పునిచ్చారు. గతంలో పేదలను చంద్రబాబు ఎందుకు పద్ధించుకోలేదు. చంద్రబాబు పాలనలో చెంద్రంతా చెరి జీజులోకి వెళ్లిందని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ఇంకా మోసం చేసే ప్రయత్నం చేస్తారు. వైకిరక లేని పత్తిని చంద్రబాబు ఉలారంగా. పిళ్లలా తనకు అబద్దాలు చెప్పడం రాదన్నారు.

వేములవాడ, జూలై 8 (యుద్ధవాది): శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ ఇటీవల అకాల మరణం చెందిన పలు కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లింగంపేటకు చెందిన ఆది మల్లయ్య దుబాయ్ లో అనారోగ్యంతో చనిపోయారు. తిమ్మపూర్‌లో పాకీ రాజు గుండెపోటుతో మాకలపల్లి సర్పంచ్ పెండ్యాల తిరుపతి సతీమణి పెండ్యాల అరుణ అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేసి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జెడ్పీటీసీలు గట్ల మీనయ్య మాజీకల రవి ఎం.పి.పి చంద్రయ్య గౌడ్ సెస్ డైరెక్టర్లు హరి చరణ్ రావు, పొన్నాల శ్రీనివాసరావు ఆకుల గంగారాం వైస్.ఎంపిపి రామచంద్రారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసుగుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు మాజీకల ఎల్లయ్య, గోస్కుల రవి, మల్యాల దేవయ్య, రైతు సమన్వయ సభ్యులు ప్రతాప రెడ్డి, కౌన్సిలర్ యాదమనేని శ్రీనివాస్ గద్దల పాపుమాండ్ల దువుల అశోక్ నాయకులు గంగం మహేష్ భైరగోని రమేష్ సర్పంచులు ఎంపిటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పై కప్పులేని నాలా.. ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా

వేములవాడ, జూలై 8 (యుద్ధవాది): మొదటి బైపాస్ రోడ్డులో గల అంబేద్కర్ నగర్ కాలనీకి వెళ్ళు మూల మలుపు పైన అత్యంత ప్రమాదకరమైన నాలా పై కప్పు లేకుండా దాదాపు రెండు సంవత్సరాల ను కావస్తున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు ఈ నల పై కప్పు గురించి పలుమార్లు స్థానిక కౌన్సిలర్ పిర్యాదు చేసిన పట్టించుకోని వైనం. ఈమధ్య కాలంలో కూడా ఆ నాలా దగ్గర స్థానిక కౌన్సిలర్ దీని కాస్త పట్టించుకోండి ఎవరికన్నా ప్రమాదం జరిగితే కౌన్సిలర్ గా నా బాధ్యత లేదు పూర్తి బాధ్యత మున్సిపల్ డిపార్ట్మెంట్ నుంచి చపాస్తానని నిరసన తెలిపిన కూడా మున్సిపల్ కమిషనర్ నుంచి చలనం లేదు కేవలం అక్కడ ఉన్న చెత్తను తుడ్చడం తప్ప ఆ నాలాపై కప్పు వేయలేదు చిన్నపిల్లలు అందులో పడ్డారు. అదుకుంటూ వెళ్లి, నల్లలు తీస్తే వ్యక్తి కూడా కాలుజారి పడ్డాడు. స్థానికంగా ఉండే ప్రజలు తప్పకుండా వర్షం తీసుకోవాలి అని కోరారు. వర్షాకాలం ఆ నాల పూర్తిగా రోజు నిండి ఎవరికి కనిపించకుండా. అందులో పాపాలాలు, పడి ఎవరికైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని అంబేద్కర్ నగర్ స్థానిక ప్రజలు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.

ముక్తినాథ్ మందిరంలో.. మోహినికుంట గ్రామస్తుల పూజలు

ముస్తాబాద్, జూలై 8 (యుద్ధవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామం సర్పంచ్ కల్లకుంట్ల వనజ గోపాల్ రావు దంపతుల ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి గ్రామస్తులకు ఆధ్యాత్మికంగా దైవచింతన కలిగేలా దైవవర్ధనం కోసమని కాశీ, తిరుమల తిరుపతి,శ్రీశైలం పంటి పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లడం జరిగుతుంది.ఈ సందర్భంగా వనజ గోపాల్ రావు మాట్లాడుతూ చాలా మందికి ఎన్నో దైవదర్శనాలు చేసుకోవాలని ఉంటుంది కానీ ఆర్థిక పరిస్థితులతో వెళ్లడం మానేస్తూ ఉంటారని, అందుకే గ్రామస్తులను విదతలవారీగా తీసుకెళ్తూ వారి మనస్సులో ఆధ్యాత్మిక నింపడంకోసమేఐస్సులో పుణ్యక్షేత్రాలకు పంపిస్తున్నామని తెలియజేశారు. నేపాల్‌లోని ముక్తినాథ్ మందిరంలో గ్రామస్తులతో దర్శనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.మా మనస్సు అర్థం చేసుకొని మాకు పుణ్యక్షేత్రాలను సందర్శించి దైవ దర్శనం చేసుకుని అవకాశాన్ని కల్పించిన సర్పంచ్ వనజ గోపాల్ రావు దంపతులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాగన్న

మదనాపురం, జూలై 8 (యుద్ధవాది): మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దంతనూర్ గ్రామానికి చెందిన గజ్జల నాగన్న నియమితులయ్యారు.ఈ సందర్భంగా నాగన్న మాట్లాడారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి,పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,మాజీ మంత్రి వర్యులు చిన్నారెడ్డి,వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి తమపై నమ్మకముంచి మండల అధ్యక్ష పీఠాన్ని కట్టబెట్టడం జరిగిందని అందుకు నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ అభివృద్ధికి ప్రతి నాయకున్ని,కార్యకర్తను కలుపుకొని బలోపేతం చేస్తానని సూచించారు.

శిశు గృహాలను సందర్శించిన కేంద్ర బృందం

విశాఖపట్నం, జూలై 8 (యుద్ధవాది): శిశు గృహాను నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యులు శనివారం సందర్శించారు. మధ్రిపాలెం ఆర్ అండ్ వద్ద ఉన్న శిశు గృహాలను ఎన్ సి పి ఆర్ సభ్యురాలు ప్రీతి భరద్వాజ్ దలాల్ సందర్శించి అక్కడ చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. శిశు గృహాల్లో చిన్నారులకు అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఆమె వెంట జిల్లా ప్రొబెక్షి డైరెక్టర్ బి.వెంకటేశ్వరి సిడిపిఓ, ఎంపి.రమణి కుమారి ఉన్నారు.

సూతకంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజును మండల యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ యువకులతో మాట్లాడుతూ మండలం శాంతిభద్రతలు కాపాడడం కోసం యువత పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాబు మహేష్, ధర్మారం ఉపసర్పంచ్ మేకల జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అనిల్, ఆసర్ల మహేందర్, మండిపల్లి సతీష్ యాదవ్, గుగ్గిళ్ళ భరత్, ఎలంధర్, అల్వాల శంకర్, రైతన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సి కాలనీ వాసులకు తాత్కాలిక నివాసం

ఆర్డి 1లో క్వార్టర్లను తనిఖీ చేసిన జీఎం

గోదావరిఖని, జూలై 8 (యుదార్థవాది): జీ.డి.కె 11 ఇంక్లైన్ భూగర్భ గనుల పురోగతి, బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ఉండుట కోసం చందన పూర్ గ్రామంలోని ఎస్.సి కాలనీ తాత్కాలికంగా ఖాళీ చేపించుట గురించి ఎస్.సి కాలనీ వాసులకు తాత్కాలిక నివాసం ఏర్పాటు కోసం ఆర్డి 1 ఏరియాలోని తిలక్‌నగర్ లో ఖాళీగా ఉన్న క్వార్టర్లను మరమత్తులు చేసి తాత్కాలికంగా వారికి కేటాయించాలని నిర్ణయించడం జరిగింది. దీనికి సంబంధించి శనివారం ఆర్డి 1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ అధికారుల బృందంతో కలసి తిలక్ నగర్ లోని పలు క్వార్టర్లను తనిఖీ చేశారు. మరమత్తులు చేస్తున్న పలు క్వార్టర్‌లలోపవర్ కనెక్షన్, సివిల్, పెయింట్ పనులను పరిశీలించారు. క్వార్టర్ మరమత్తు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చందన పూర్ గ్రామంలోని ఎస్సి కాలనీని వాసులు సింగరేణి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకుసహకరించాలని, వారు ఖళ్లను ఖాళీ చేసి క్వార్టర్ లలో తాత్కాలికవసతి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం రామ్ మోహన్, డీజీఎం పర్సనల్ సి.హెచ్.లక్ష్మి నారాయణ, ఎస్టేట్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్టేట్మేనేజర్ బాల సుబ్రమణ్యం సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను.. మోసం చేసిన మోడీ గో బ్యాక్

డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి సరేష్

తల్లాడ, జూలై 8 (యుదార్థవాది): భారత ప్రజాతంత్ర యువజన సమైక్య తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ గో బ్యాక్ కార్యక్రమం తల్లాడలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి సరేష్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చి రెండొందల సంవత్సరాలు అయినా కానీ యువత యువకులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ యువతకు తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా కాకతీయలో కాకతీయలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తానని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తానని కేంద్ర ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేస్తానని విభజన సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటా ప్రేమ్ కుమార్, ప్రసాద్ ఇండికా కృష్ణ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య... కార్మికుల సమస్యలను పరిష్కరించండి

మాజీ ఎంపీ కాంగ్రెస్ నేత పొంగులేటి డిమాండ్



తల్లాడ, జూలై 8 (యుదార్థవాది): పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా తల్లాడ మండల కేంద్రంలో నివధిక సమ్మె చేస్తున్న కార్మికులను మాజీ పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శిబిరాన్ని సందర్శించి, పారిశుద్ధ్య కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం కళ్ళుండి చూడలేని వారిగా ఉన్నారని ఆయన దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా నేను కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ పొంగులేటి అలపరిచిన అభ్యర్థి బానోత విజయభాయి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపంచాయతీ యూనియన్ సంఘసాని హరి, చాంద్ పాషా, వేల్పుది, వెంకటేశ్వర్లు, బాబురావు, శంకర్, డి.వెంకటేశ్వర్లు, దగ్గుల కృష్ణారెడ్డి, లాజర్, డి.కృష్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సాధించడంతో పాటు సాధించుకున్న తెలంగాణలో అన్ని రంగాల్లో గొప్ప విజయాలను పార్టీ సాధించిందని గుర్తు చేశారు. చంపా పేట్ బారాసా పార్టీ నాయకత్వంలో పెద్ద ఎత్తున పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని రామవిలాస బస్తీలో ఎలాంటి సమస్యలున్నా తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఓరుగంటి వెంకటేష్ గౌడ్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి నాయకులు బైగ్ల విద్య సాగర్ ప్రభాకర్ గోపాల్ ఆంగయ్య కట్ట వెంకటేష్ వీర తిరుమల్ శేఖర్ రెడ్డి బొంబాయి నిషాంత్ రెడ్డి గౌతమ్ చేరిక అయిన వారిలో మోహన్ గడేష్ లక్ష్మి శంకర్ సాయిబాబా, బస్తీనాయకులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజల సేవలో వైఎస్సార్

మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి

బాలాపూర్, జూలై 8 (యుదార్థవాది) దివంగత దా వైఎస్ రాజశేఖరరెడ్డి నిరంతరం ప్రజల కొరకే పని చేశారని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా పనిచేశారని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శనివారం దా వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా అల్మాస్ గూడ, బడంగ్ పేట్ లలో యూత్ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, అభ్యుదయ పెద్దబావి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక సంక్షేమ పథకాలు పావలా వడ్డీ, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీ అంబర్నెల్లో, రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ఆయనదని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడుగా పేరొందిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవ భాస్కర్ రెడ్డి, కొత్త మహేశ్వర్ రెడ్డి, బంగారి బాబు, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుధర్షన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోష్ శ్రీనివాస్ రెడ్డి, బందారి మనోహరి, నేనావత్ బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుబాస్ యాదవ్, మహిళ అధ్యక్షురాలు అమృత నాయుడు, నాయకులు కందాడి శ్రీరామ్ రెడ్డి, బాలింగని ఆంగయ్య, నవాబు మల్లారెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, వుప్పుగల్ల జగన్, ఆనంద్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బంగారి ఆకోక్, అవుల కృష్ణ, ప్రకాష్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, యాదయ్య గౌడ్, తిరుమల్, భాస్కర్ రెడ్డి, లేకుల సుధాకర్ రెడ్డి, తూళ్ల నరహరి గౌడ్, యాదయ్య, కాష్రిక్, దీక్షిత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

జూలై 10న.. అంగన్వాడీల 36 గంటల ధర్నా

జిల్లా ఎస్పీకి సివిటియు విజ్ఞప్తి

తిరుపతి, జూలై 8 (యుదార్థవాది): అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం జూలై 10, 11 తేదీలలో తిరుపతి కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన 36 గంటల నిరసన కార్యక్రమానికి సహకరించాలని, నిర్వహార్థాన్ని ప్రయోగించవద్దని కోరుతూ జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి సివిటియు నేతలు వినతిపత్రం సమర్పించారు. శనివారం సివిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఉపాధ్యక్షులు వి.నాగరాజు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. వాణిశ్రీ, క్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఆర్.లక్ష్మి లు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అంగన్వాడీలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఐసీడీఎస్ పరిరక్షణ, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్పీకి వివరించారు. ప్రభుత్వ విధానాల వల్ల ధరలు పెరుగుతున్నాయని, వేతనాలు పెరగకపోవడం ఆందోళనకు ప్రధాన కారణంగా ఉందని తెలిపారు. 2017 నుంచి అంగన్వాడీలకు టీఏ బిల్లులు ఇవ్వడం లేదని, 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయమని చెప్పినా ఇంతవరకు రాష్ట్రంలో అమలు కాలేదని తెలిపారు. రక రకాల యాప్ లు తెచ్చి పని భారం పెంచారని వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు వేలాది మంది మహిళలు వస్తున్న నేపథ్యంలో వారికి ఇబ్బందులు కలిగించవద్దని ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

పేదవాడి గుండెల్లో.. వెలుగులు నింపిన వైఎస్

రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి

తల్లాడ, జూలై 8 (యుదార్థవాది): కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడి గుండెల్లో వెలుగులు నింపిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సొంతమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఏముఖ్యమంత్రి చేయని అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని మరింపించి, మురిపించేలా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని ధనుంజాపురం, రాపర్తినగర్ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమమైన ముఖ్యమంత్రులు అనగానే కేవలం ఇద్దరు పేర్లు మాత్రమే వినిపిస్తాయన్నారు. ఒకరు నందమూరి తారక రామారావు కాగా, మరొకరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. వైఎస్ చనిపోయి ఏళ్లు గడిచిన నేటికి ప్రజలు స్మరించుకుంటున్నారంటే ఆయన చేసిన మంచి పనుల ద్వారా మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ తెచ్చుకోవాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. రాహోవ కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవడమేలక్ష్యంగామనమంతాపనిచేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, టీపీసీసీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్లు మలీదు జగన్, మిక్కిలినేని నరేంద్ర, దుద్దుకూరి వెంకటేశ్వర్లు రఫీదా బేగం నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎం.డి.ముస్తఫా మియాభాయ్ ఇమామ్, కొప్పెర ఉపేందర్ బాజాల లక్ష్మణ్ బోడా శ్రావణ్ కుమార్ మందడపు రామకృష్ణ రెడ్డి చావా శివరామకృష్ణ, పల్లె బోయిన చంద్రయ్య యాదవ్, దుంపల రవికుమార్ చెల్లా రామకృష్ణా రెడ్డి కె.వి.చారి మందడపు నాగేశ్వరరావు, కాంపాటిరమేష్,మొగిలిచర్లనైదులు,కీసరపద్మజారెడ్డి, కొంగర జ్యోతిర్మయి, వేములా సీత, శ్రీ కళా రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి తాళ్లూరి రాము ఎయిర్ టెల్ నరసింహారావు, ఉమ్మినేని కృష్ణ, కొదాలి గోవిందరావు,వట్టికూటి సైదులు గౌడ్, కరాటే వేణు, ఉపేందర్ యువనేత గోపి ఆటో ప్రసాద్ ఎ.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ లో వైఎస్ జయంతి వేడుకలు

డోర్నకల్, జూలై 8(యుదార్థవాది): దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ పుట్టిన రోజు వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాల సుమేర్ చంద్ జైన్ ఆధ్వర్యంలో శనివారం ముసివాల్ కేంద్రంలోని రైల్వే స్టేషన్ దగ్గర కేక్ కట్ చేసి పంద్లు స్వీట్లు పంపిణీ చేసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బాదావత్ భీమా నాయక్ ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సుమేర్ చంద్ జైన్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ 108 ఆరోగ్యశ్రీ ఇంటరన్ను ఇంద్ర ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించిన మహనీయుడు ప్రపంచంలో మరణించలం బాధాకరమని ఎప్పటికీ మరవకూడదని తెలుగువారి గుండెల్లో నిలిచిన మహోన్నియుడని, అలాంటి నాయకుడి ఆశయాల సాధన కోసం వచ్చే కాంగ్రెస్ పార్టీని గెలిపించి మళ్లీ సంక్షేమ కార్యక్రమాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాసం శేఖర్, కాసిం, ఎస్.వెంకటేశ్వర్లు రెడ్డబోయిన భాస్కర్, ప్రవీన్ శంకర్ ధోని రాంకోటి, రామ సత్యనారాయణ, వజ్రం,రాహ నాయక్ పాల్గొన్నారు.

పుష్ప దండతలు పాల్గొనాలని కోరారు. శ్రీ రాజ శ్యామల శత చండి, సౌర, లక్ష్మీ సుదర్శన సహిత అతిరుద్ర మహాయాగంలో వివిధ మండలాల పుష్ప దండతలు పాల్గొన్నారని తెలిపారు. ఇంతటి అతిరుద్ర మహాయాగం తాండూర్ నియోజకవర్గంలో మొదటిసారి జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని పుష్ప దండతలు అతిరుద్ర మహా యాగంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అతి రుద్ర మహా యాగం ఈనెల 13వ తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు.

జైలు బస్సీలో మెగా రక్తదాన శిబిరం

ఇల్లందు, జూలై 8 (యుదార్థవాది) ఇల్లందు సబ్ జైల్ బస్సీ కి చెందిన యువకుడు రాజశేఖర్ గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.శనివారం అయన పుట్టినరోజు సందర్భంగా సబ్ జైల్ బస్సీలో ఆయన కుటుంబ సభ్యులు,స్నేహ బృందం ఆధ్వర్యంలో సంకల్ప వాలంటరీ ఆర్గనైజేషన్ ఖమ్మం వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,రాజశేఖర్ స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేయడం జరిగింది.రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సంకల్ప వాలంటరీ ఆర్గనైజేషన్ తరుపున అభినందన పత్రం అందజేశారు.

మోడీ సభకు ఇల్లందు నేతలు

ఇల్లందు, జూలై 8 (యుదార్థవాది): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించ తలపెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజయ సంకల్ప సభకు ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లంది టేకులపల్లి,గార్ల బయ్యారం కామేపల్లి మండలాల నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. మోదీ విజయ సంకల్ప యాత్రకు బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.పాపారావ్ నాయక్,జిల్లా అధికార ప్రతినిధి రాంచందర్ నాయక్,టేకులపల్లి మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, ఇల్లందు రూరల్ మండల అధ్యక్షుడు జీర్ణుల రాంచందర్ నాయక్, కామేపల్లి మండలఅధ్యక్షురాలూరామారావునాయక్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు బయలుదేరి వెళ్లారు.

కుత్బుల్లాపూర్ లో వైఎస్ జయంతి

నివాళులు అర్పించిన కొలన్ హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 8 (యుదార్థవాది): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతినగర్ లోని వైస్సార్ జయంతి సందర్భంగా వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖరరెడ్డిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. పాదయాత్ర వలన జనారణ్య పొందడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయటం జలయజ్ఞంలకు ప్రాధాన్యం ఇవ్వడంతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన పిదప తొలి సంతకం ఉచిత విద్యుత్ ఫైలు పైనే చేశారు. 2009 ఏప్రిల్ లో జరిగిన 13వ ఆసనసభ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలలో విజయం సాధించడానికి కృషిచేసి వరుసగా రెండో పర్యాయంముఖ్యమంత్రిగాప్రమాణస్వీకారంచేపట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

మీర్పేట్ లో ఉచిత వైద్య శిబిరం

బాలాపూర్, జూలై 8 (యుదార్థవాది) : మీర్పేట్ కార్పొరేషన్ లో బాలాపూర్ మండల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ సౌజన్యంతో ఆవేర్, కామినేని ఆయుష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య, న్యాయ సలహా కేంద్రానికి అనూహ్య స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మందికి కామినేని వైద్యులు నన్య రెడ్డి, మేఘన, లిక్య, ప్రవంతి తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆవేర్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదే విధంగా ఉచిత న్యాయ శిబిరంలో సీనియర్ న్యాయవాది వి.లక్ష్మణ శర్మ, ఆవేర్ లీగల్ అడ్వైసర్ పిని క్రాంతి కిరణ్, న్యాయవాదులు రాధాకృష్ణ, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని న్యాయ సలహాలు అందించారు. అంతకుముందు మాదుగుల నాగ భూషణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వేదారుఙ్మం వేద పాఠశాల విద్యార్థులచే వేద పారాయణం, వేదసేతు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవేర్ డైరెక్టర్ జ్యోతి, మేనేజర్ వెంకన్న, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన కమిటీ చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస గుప్తా, ఛత్రపతులు పి శ్రీరామచంద్ర మూర్తి గుప్తా, కోశాధికారి జి.వెంకన్న గుప్తా ప్రధాకార్యదర్శి జి.సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మోడీ సభకు బిజెపి నేతలు

రామచంద్రాపురం,జులై 8 (యదార్థవాది) రామచంద్రపురం పట్టణంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, అభిమానులు,నాయకులు పరంగలో లో జరగబోయే నరేంద్ర మోడీ సభకు భారీగా బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, మల్లేష్, భూపాల్ రెడ్డి, బీజేపీఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ శంభో రాజు,జగన్ గౌడ్ రమేష్ గుప్తా,రవీంధ్ర నాయక్,మంత్ సవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,నందాకర్ రెడ్డి,నరేందర్ రెడ్డినవీన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే

జన్కాం,జులై 8 (యదార్థవాది) బీఆర్ఎస్ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన జన్కారంలోని అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను శనివారం స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిలుపల వెంకటేష్ కి ఇటీవల అనారోగ్య సమస్యతో అపరేషన్ కాగా వారి ఇంటికి వెళ్లి ఆయనను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు.బీఆర్ఎస్ కార్యకర్త ఆకుల సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయనను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించి ధైర్యంగా ఉండాలని తాను అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి నెన్నెముక అయిన కార్యకర్తలకు అనునిత్యం అండగా ఉంటూ కుటుంబ సభ్యుల వలె గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు.వారితో పాటు జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్,ఉప సర్పంచ్ సంతస ఉన్నారు.

ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు

హన్మకొండ జులై 8 (యదార్థవాది) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వైయస్సార్ టిపి సెక్టర్ మల్కాజ్గిరి జిల్లా అధికార ప్రతినిధి నానాచారం జయరాజ్ ఆధ్వర్యంలో పాలిగూడలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి చీర్ల్ మల్కాజ్గిరి జిల్లా వైయస్సార్ టిపి అధికార ప్రతినిధి నానాచారం జయరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నానాచారం జయరాజ్ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎప్పుడు మర్చిపోరని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారుని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టిడిపి నాయకులు అమృత సాయి మహబూబ్ టిల్లు బలరాం అనిల్ ఆకేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రతినిధుల ప్రమాణ స్వీకారం

పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కెప్టెన్ బ్యాడ్జీలను అందజేసిన కలెక్టర్

నాచారం జులై 8 (యదార్థవాది) నాచారం డివిజన్ పరిధిలో విద్యా భారతి హై స్కూల్ విద్యార్థి ప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం చూడముచ్చటగా జరిగింది. శనివారం పాఠశాల మైదానంలో విద్యార్థుల చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన విద్యార్థి విద్యార్థులకు అతిథుల ప్రమాణస్వీకారం చేయించి బ్యాడ్జీలు ధరింపజేశారు. కొత్తగా ఎన్నికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కెప్టెన్ లకు తూనిచేంరనం పాఠశాల కరస్పాండెంట్ జాల వీరారెడ్డి తెలిపారు.విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బందారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి పాశర యాదగిరి. బిఎల్ఆర్ మాట్లాడుతూ అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన స్కూల్ యాజమాన్యాన్ని పాఠశాల కరస్పాండెంట్ జాల వీరారెడ్డి అభినందించారు. విద్యార్థులకు మంచి సందేశం తో పాటు స్కూల్లో నాయకత్వం, ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థులకు ప్రోత్సాహం పాటు మంచి అలోచన విధానాన్ని పెరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా వేర్కొన్నారు.

నిజామాబాద్ లో వైఎస్ జయంతి వేడుకలు

నిజామాబాద్ జులై 8 (యదార్థవాది)కాంగ్రెస్ భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు తహసీన్ చాందాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జిల్లాకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని, విద్య, వైద్య రంగాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే గుత్పా అల్లి సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ గాని, తెలుగు గంగమంత్రి రెడ్డి ఇరిగేషన్ గాని, తెలంగాణ సాగునీటి రంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చిన ఘట్టి రాజశేఖర్ రెడ్డిని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే గుత్పా అల్లి సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ గాని, తెలంగాణ యూనివర్సిటీ గాని, ప్రభుత్వ వైద్య కళాశాల గాని నిర్మించిన వ్యక్తి అని ఆయన అన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రజల మనిషి అని, ఆయన చేసిన ప్రతి పని ప్రజల అభివృద్ధి కొరకే అని, రాజశేఖర్ రెడ్డి మరణించి 14 సంవత్సరాలు గడుస్తున్న ప్రతి గ్రామం లో ప్రతి ఒక్కరూ రాజశేఖర్ రెడ్డి పేరును మరువలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతమున్న ప్రభుత్వాలు తమ స్వార్థం కోసం ఓట్ల కోసం పెన్షన్, పాలీ ముబారక్ ను, కళ్యాణ లక్ష్మిని చాదుకుంటున్నారని కానీ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజల ఇబ్బందులను మాసి వారికి బాసటగా నిలవాలని దేశంలోనే తొలిసారిగా 200 రూపాయల పెన్షన్ ని ఇచ్చారని అలేవిధంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అనార్థ్యంలో కార్పొరేట్ హాస్పిటలకు వెళితే ఆశ్చర్య వైద్యం పేదులో లక్షలు లేచుకుంటున్న నంద ర్భంలో పేద ప్రజలు ఇబ్బందులు పడుతూ వారి పక్షి మట్టేలమ్మి కడుకుంటే రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కార్పొరేట్ హాస్పిటల్ లో పేద ప్రజల వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం అందించి రెండు లక్షల రూపాయల వరకు ప్రభుత్వమే చెల్లించే విధంగా గొప్ప పథకాన్ని తీసుకువచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసెల్ కాంగ్రెస్ అధ్యక్షులు మున్నాగంగా రెడ్డి ,మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు చిలుపల వెంకటేష్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లింగం, జిల్లా సేవాదళ్ సంతోష్ పీసీసీ మెంబర్ ఈసా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాయుక్క, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు పూల ఉష మద్ది ప్రీతం ,ఇతాలి మల్లికా బోగం,ఏజాజ్ నేరేళ్ల శైనర్ స్వామి గౌడ్,కోట్ నీటి తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా గణేష్ సిద్ధి వినాయక దేవాలయం

అన్నదాన సత్రం,షాపింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు జులై 8(యదార్థవాది) రుద్రారం శ్రీ సిద్ధి గణపతి దేవాలయాన్ని రాష్ట్రంలోనే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద నున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఒక కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అన్నదాన సత్రం,షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శనివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం పొందిన సిద్ధి గణపతి దేవాలయాన్ని అంచె లంచలుగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 50 లక్షల రూపాయల పొంత నిధులను అయ్యప్ప,శివ అంజనేయ స్వామి భక్తుల కోసం ధ్యాన మందిర నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు రాజ గోపురాల నిర్మాణాలకు కోటి యాభై లక్షల రూపాయల పొంత నిధులను అందించామని వేర్కొన్నారు.రోజురోజుకీ అయాయ్ని దర్శించే వారి భక్తుల సంఖ్య పెరుగుతోందని, ఇందుకు అనుగుణంగా అయాయ్ని అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. సినియాజ వర్గంలోని పురాతన అలయాలను జీర్ణోద్ధరణ చేయించి పాటు,మూడు దేవాలయాల నిర్మాణాలకు సంభాన్న సమాకారం అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి,ఎంపీటీసీలు రాజు,హరి ప్రసాద్ రెడ్డి,మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్,గాయత్రి పాండు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు,నివాలాలు నాయక్, అలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ్ రెడ్డి ఈవో మోహన్ రెడ్డి అలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లందులో వైఎస్ఆర్ జయంతి

ఇల్లందు జులై 8(యదార్థవాది) ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పార్టీ కార్యాలయంలో శనివారం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 73వ జన్మదిన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాని పట్టణ అధ్యక్షులు దొర్ర బానీయల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీపుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా తెలుసొర్చు పార్టీ కొసం, ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసి తనదైన మార్కుతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల చేత మన్ననలు పొందినటువంటి గొప్ప నాయకుడు రాజశేఖర్ రెడ్డి మరణించి చాలా కాలమైనప్పటికీ అయ్యి ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని వీర స్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయినటువంటి మహా నాయకుడు అని కొనియాడారు.ప్ర జలంతా కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని,వారు చూపిన మార్గంలో నడిచి కాంగ్రెస్ పార్టీ పట్ట ణాభివృద్ధికి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుందర్రాజ్,కోరి ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్,పట్టణ ఉపాధ్యక్షులు జల్లి కిషోర్, బజార్,ఎస్ కే సైదులాల్, కార్యదర్శి వాసుదేవ్,పట్టణ పీసీ నాయకులు అమరుర్తి శంకర్,పట్టణ మైనార్టీ నాయకులు మసూద్,పట్టణ ఎస్సీ సెల్ నాయకులు లింగంబర్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ జగన్నాథం,తళ్కర్ గౌడ్, కంచర్ల శ్రీనివాస్,మల్లీయాల నాయకులు మహమూద్, వెంకట్ నారాయణ,కే లక్ష్మణరావు,మహిళా కాంగ్రెస్ నాయకులు ఎం.నిర్మల,ఎం కమల్,భాయా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తిని పరామర్శించినయాకయ్య

ఇల్లందు రూరల్ జులై 8(యదార్థవాది) ఇల్లందు పట్టణ స్టానిక ఆర్ అండ్ ఆర్ కాలనీ 12వ వార్డ్ నివాసి అయిన బీఎన్ పాసి ప్రైవేట్ వర్కర్ గా పనిచేస్తు ఈ మధ్యకాలంలో బోగ్గు పెళ్ల పడి అర్థిలంగా ఇల్లందులు వదుతుండటంతో అట్టి విషయం తెలుసుకొని ఆదివాసి జేఏసి వైస్ఎన్ పెండరట్ల యాకయ్య దొర, శివశక్తి దండు సాయయ్య (సాంరెడ్) వెళ్ళి పరామర్శించి రెండు క్వింటాల బియ్యాన్ని అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్థికంగా ఇబ్బందులు పడుతూ కూలి చేసుకుని జీవనం కొనసాగించే జీవన్ పాసికి ఇలా జరగడం దురదృష్టకరమని అన్నారు. ఆపదలో ఉన్న వారికైనా తన వంతు సహాయం అందించడంలో ముందుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ జిల్లా నాయకులు అవునూరు గణేష్,రాంలాల్,చీమల నరేష్, మేకల నాగేశ్వరరావు, సతారి రంజిత్, రోనం తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన మహిళా మోర్చా నేతలు

విశాఖపట్నం జులై 8 (యదార్థవాది)విశాఖ నగరంలోని అరిలోవ మండలంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మడి నుమాన రాజ్ అధ్యక్షంలో 12 వ వార్డులో పలు ప్రాంతాలలో పర్యటన చేస్తూ ప్రజల అవసరాలను తెలుసుకుంటూ స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రం పరిశీలించగా శుభ్రత సరిగా లేకపోవటం గుర్తించి వారిపై నిర్మాదు చేసేంరుకు మున్సిపాలిటీ కోనల్ కమిషనర్, అరిలోవ సీఓ సోమశేఖర్ కు నిర్మాదు చేసారు పోలీస మున్సిపల్ సిబ్బంది రక్షణమే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నడిపిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు గర్భిణులకు పిల్లలకు బాలింతలకు వారికీ బాసటగా ఉండాలి, కాని స్థానిక ప్రభుత్వం అలసత్వ ధోరణి తో అంగన్ వాడిలు సరిగా నడవటం లేదు. మా దృష్టికి వచ్చే ప్రతి సమస్యలను వాటిని అధికారుల దృష్టికి తెచ్చి ప్రజలకు ప్రతి పథకం అందేలా కృషి చేస్తామ అన్నారు. పథకం అమలు లో లోపాలు ఉంటె ఆ సమస్య తీరే వరకు ప్రజలతో కలిసి బీజేపీ పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు. ఈ పర్యటనలో పదే నాగరాజు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మన బోయిన కోటేశ్వరరావు అరిలోవ మండల బీజేపీ ఉపాధ్యక్షులు కొంచపల్లి సతీష్ బాబు అరిలోవ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, బొహరా సంతోష్ కుమార్ జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు వార్డు బీజేపీ నాయకులూ అరేటి వేణు సహా తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ కార్యదర్శిగా అనిల్

ఇల్లందు రూరల్ జులై 8 (యదార్థవాది) ఇల్లంద మండలం లో హ్యామన్ రైట్స్ సభ్యుల అధ్యర్యంలో నిర్వహించిన సమావేశాని ముఖ్య అతిథిగా చిల్డ్రన్స్ హోమ్ సర్సన్ భరి చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళ పెళ్లి హాన్స్రిన మాట్లాడుతూ నిమోఆకవర్గ స్థాయిలో చిల్డ్ర, నైరం ఆరోగ్య, న్యాయ రెమ్మున్,పలు సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. నియోజవర్గ స్థాయిలో కమిటీ సభ్యులకు సర్టిఫికెట్ బరి కార్డ్ ఇచ్చి ఉత్తర్వులు అందజే శారు. చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ ఇల్లంద మండలవర్గంలో జాయింట్ సెక్రెటరీగా అనిల్ ను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ బట్టు శ్రీనివాస్ హ్యామన్ రైట్స్ మండల ప్రెసిడెంట్ పాడుగు రాంబాబు మీడియం దుర్గయ్య ఎగ్జామ్లిటివ్ మెంబర్ నవీన, కమిటీ మెంబర్ దిరంశేవి తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ బ్రిడ్జి పోలీస్ స్టేషన్ ప్రారంభం

కరీంనగర్, జూలై 8 (యదార్థవాది): కరీంనగర్ పట్టణంలో అత్యంత సుందరంగా, ఆకర్షణీయంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని గత జూన్ 21న తెలంగాణ కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించిన విషయం విదితమే. కరీంనగర్ పట్టనానికి మణిహారంగా ఉన్న ఈ కేబుల్ బ్రిడ్జి ప్రారంభించిన రోజు నుండే కరీంనగర్ పట్టణ వాసులనే కాకుండా చుట్టుపక్కల వారిని కూడా విపరీతంగా ఆకర్షించడంతో ప్రజలు ప్రతిరోజు వేలాదిమంది ఈ కేబుల్ బ్రిడ్జిని సందర్శించడం జరుగుతున్నది. దీనివల్ల కేబుల్ బ్రిడ్జిపై ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలగడం వేలాది మంది సందర్శకులు ప్రతి రోజు రావడం వల్ల ఇతర సమస్యలు వచ్చే అవకాశమున్నందున, వాటిని దృష్టిలో ఉంచుకొని శనివారం కరీంనగర్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు కేబుల్ బ్రిడ్జి పోలీస్ ని ప్రారంభించడం జరిగింది. కేబుల్ బ్రిడ్జి పోలీస్ కి ఒక ఎస్ ఐ ఆధ్వర్యంలో సిబ్బందినీ, ఒక ఇన్నోవా వాహనము రెండు మోటార్ సైకిల్‌లతో పాటు ఇతర సామాగ్రిని కూడా ఈ సందర్భంగా అందించడం జరిగిందన్నారు. వీరు కేబుల్ బ్రిడ్జిపై పెట్రోలింగ్ చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అక్కడికి వచ్చే మహిళలు బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వాహనాలు రద్దీ పెరిగిన సమయంలో క్రమబద్ధీకరించుటకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ మన కరీంనగర్‌కి మణిహారంగా ఉన్నకేబుల్ బ్రిడ్జి పరిసరాలను ఆకర్షణీయంగా ఉంచవలసిన బాధ్యత సందర్శకులకు కూడా ఉన్నదని తెలియజేస్తూ ఈ క్రింది సూచనలను పాటించవలసిన గా తెలిపారు. కేబుల్ బ్రిడ్జి సందర్శించే వేలాదిమంది సందర్శకులు ఐస్ క్రీములు చార్జ్, ఇతర తినుబండారాలు తిని బ్రిడ్జి పైన పడి వేయడం వల్ల చెత్త పేరుకు పోయి కేబుల్ బ్రిడ్జి ఆకర్షణ దెబ్బతినే అవకాశం ఉంది. సందర్శకులు తిను బండారాలు మొదలైన వాటిని ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా చెత్త కోసం నిర్దేశించిన డస్ట్ బిన్లను మాత్రమే వినియోగించవలెను. కేబుల్ బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో ఉన్న బటర్ ఫ్లై బలాండ్, కేబుల్ బ్రిడ్జి జంక్షన్ వద్ద ఉన్న బలాండ్ ఇతర హైలాండ్ పైన ఫోటోలు దిగుతూ కనిపిస్తున్నారు. ఫోటోలు బలాండ్ పక్కన నిల్చుని దిగితే ఎవరికీ ఇబ్బంది ఉండదు కానీ ఈ ఫోటోలు బలాండ్ పైకి ఎక్కి దిగడం వల్ల బలాండ్ ఆకర్షణ పోయే అవకాశం ఉంది కాబట్టి సందర్శకులు బలాండ్స్ పైకి ఎక్కి ఫోటోలు దిగరాదని తెలిపారు. బలాండ్ పైకెక్కి ఫోటోలు దిగే సందర్భంలో జారిపడే అవకాశం ఉంది ఈ రకంగా గాయాలపాయే అవకాశం ఉందని తగిన జాగ్రత్తలో ఉండాలి అన్నారు. కేబుల్ బ్రిడ్జి పైన సెల్ఫీలు, వీడియోలు, ఇంస్టాగ్రామ్ ల కోసం రీల్స్ చేయడం కూడా పరిపాటిగా మారిపోయింది ఈ సంతోషంలో ఆదమరిచి సెల్ఫీలు, ఫోటోలు దిగే క్రమంలో ప్రమాదాల బారిన పడే అవకాశం కూడా ఉందని ఇది గమనించా లని అన్నారు. కొంతమంది యువకులు మోటార్ సైకిల్ లను సరదా కోసం వేగంగా నడిపితే సందర్శకులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఆ మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తోపుడు బల్లు, ఐస్ క్రీమ్ బళ్లు, చాట్ మొదలైన బండ్లు కేబుల్ బ్రిడ్జి పైకి వెళ్లడం వల్ల సందర్శకులకు, బ్రిడ్జి పై నుండి వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కేబుల్ బ్రిడ్జి పరిసరాలు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నవని ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శించి తప్పుడు పనులకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను బిగించి వాహనాలు నడుపడం, విన్యాసాలకు పాల్పడేవారి వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు.

13 అవినీతిని ప్రశ్నిస్తే దొంగ ఏడుపులు

నాణ్యత లేకుండా రోడ్డు నిర్మాణం

ముత్యాల సునీల్ కుమార్

మోర్తాడ్, జూలై 8 (యదార్థవాది): వద్యాట్ నుండి జగదాంబ దేవి అమ్మవారి ఆలయానికి వేసిన రోడ్డు నెలరోజులు కాకముందే గుంతలు పడిందని ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన రోడ్డును పరిశీలించారు. అవినీతిపై ప్రశ్నిస్తే దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని ప్రజల సొమ్మును ఇలా లూటీ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఇలా అన్ని నాణ్యత లేకుండా పనులు చేస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారని ఆయన తెలిపారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు ఉన్నారు.

ఉచితంగా మెడికల్ కిట్ల పంపిణీ

ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

దామలచెరువు, జూలై 8 (యదార్థవాది): చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరికీ ఆరోగ్య వంతమైన జీవితాన్ని అందించాలన్న తపనతో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఇందులో భాగంగా పరీక్షల అనంతరం వారి ఆరోగ్య నివేదికల ఆధారంగా బాధితులకు ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శనివారం దామల చెరువు సచివాలయం మెడికల్ కిట్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ రక్త పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. చంద్రగిరి ప్రజలకు నిరంతరంగా సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మ దినం సందర్భంగా గాంధీ భవన్‌లో టిపిసిసి సెక్రెటరీ ఎల్మేటి అమరేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ రాజేందర్, కృష్ణకుమార్ సుభాష్, మధుసూదన్ రెడ్డి హమ్మద్ బామ్ తదితరులు పాల్గొన్నారు.

-బాలాపూర్, జూలై 8 (యదార్థవాది)

సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రధాత

డా.వైఎస్ ఆర్ కు బాలాపూర్ కాంగ్రెస్ నేతల నివాళులు

బాలాపూర్, జూలై 8 (యదార్థవాది): సంక్షేమ పథకాల ప్రధాత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డా వైఎస్సార్ పేద ప్రజల ఆరాధ్యదైవం అని కొనియాడారు పీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి. డాక్టర్ వైయస్ జయంతి సందర్భంగా మందమల్లమ్మ చౌరస్తా దగ్గర ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవగోని కృష్ణ, జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు పందుల వెంకటేష్ గౌడ్, మీర్పెట్ కార్పొరేటర్లు చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు కీసర యాద్ రెడ్డి, యువజన నాయకులు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, గెల్లా సుభాష్ రెడ్డి, జిల్లా మాజీ సోషల్ మీడియా కన్వీనర్ బతరాజు భాస్కర్, ప్రైళ్ల శేఖర్ రెడ్డి పరుశురాం, కోటీశ్వర్ రెడ్డి, రాజేందర్ ముదిరాజ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీష్

దోర్నకల్, జూలై 8 (యదార్థవాది): ప్రజల మనిషి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 74వ జన్మదిన వేడుకలను శనివారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డిఎస్ జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పండ్లు పంచారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్ నిలిచిన మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు అందించి హఠాత్ మరణం చెందటం బాధాకరమని రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేసి వచ్చే శాసనసభ ఎన్నికలలోదోర్నకల్‌గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు భూక్య తారాచంద్, ఎల్లావుల హరికృష్ణ వీరస్వామి, ప్రదీపు, బుట్టి విజయ్ పాల్గొన్నారు.

కుల వివక్ష పాటించిన వారిని శిక్షించాలి

మాల మహానాడు సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

గంభీరావుపేట, జూలై 8 (యదార్థవాది): సిద్దిపేట జిల్లా జగదేవ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో దళితులకు సెలూన్ షాపులో ఎస్సి లకు క్షవరం చెయ్యమని చెట్టు క్రింద చేస్తామంటూ కులవివక్ష పాటించిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమాన పరుస్తున్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, కొంతమంది పెద్దలు గత నెల 8వ తేదీన దళాబ్ది దినోత్సవాల సందర్భంగా చెరువు పండుగ భోజనాలు ఏర్పాటు చేసినప్పుడు అన్ని కులాలు చెందిన వారికి సమానంగా భోజనం పెట్టాలి కాని దళితులు మీరు వడ్డీస్తారా అంటూ అవమానపరిచారని, ఈనెల ఐదవ తారీఖు సెలూన్ షాప్ కి వెళ్తే ఎస్సీ మాదిగలకు క్షవరం చెయ్యమని గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు మీకు గౌరవం ఇవ్వొద్దని చెప్పరని,అందువల్ల మీకు బయట చెట్టు కింద క్షవరం చేస్తామంటూ వివక్ష పాటించారన్నారు. అవమానం భరించలేక దళితులు స్థానిక తహశీల్దార్ ఎస్ బలకు పిర్యాదు చేశారని, 24 గంటలైనా ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో తహశీల్దార్ ఆఫీసు వద్ద దళితులు ధర్నా చేయడం నిర్వహించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండాచూడాలన్నారు. ఈ వివక్షను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దోసల ప్రేమ్ కుమార్ పిట్ల రఘు మండల అధ్యక్షులు లక్కం బాబు పట్టణ అధ్యక్షులు రాకేష్ దోసల శ్రీకాంత్ ఎగదండి రాజేందర్ పెండల నరసింహులు నాందేడ్ అనిల్ కుమార్ నాందేడ్ మనోజ్ కుమార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌లో శనివారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "విజయ సంకల్ప సభకు" నల్లకుంట డివిజన్ నుండి భారీ సంఖ్యలో బిజెపి నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు.నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత ఆధ్వర్యంలో నల్లకుంట కోరంటి చౌరస్తా నుండి వారు బస్సులో వరంగల్‌కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ మోర్చా అధ్యక్షురాలు రాధిక డివిజన్ బిజెపి అధ్యక్షుడు రమణా నాయుడు లక్ష్మి, జ్యోతి అనురాధ, ఇర్సాన సంధ్య, సునీత గాయత్రి ధర్మేందర్, శ్రవణ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

-నల్లకుంట, జూలై 8 (యదార్థవాది)

పాలేరు గడ్డ.. వైఎస్సార్ బిడ్డకు అడ్డ: షర్మిల

ఖమ్మం, జూలై 8 (యదార్థవాది): వైఎస్?ఆర్? సంక్షేమ పాలన తీసుకొస్తానని ఇదే పాలేరు మట్టి సాక్షిగా మాట ఇచ్చానని తప్పుకుండా జరుగుతుందని వైఎస్?ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్? షర్మిల అన్నారు. వైఎస్?ఆర్? జయంతిని పురస్కరించుకుని శనివారం రూరల్? మండలం పొలేపల్లి పరిధిలో వైఎస్?ఆర్టీపీ క్యాంపు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వైఎస్?ఆర్? విగ్రహాన్ని ఆమె అవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ పాలన పాలేరు గడ్డమీద ప్రతి ఒక్కరికీ అందిస్తా అని అన్నారు.వైఎస్సార్ పాలన ప్రతి గడపకు చేరుస్తానన్నారు.ఈ పాలేరు గడ్డకు నమ్మకంగా సేవ చేయడమే తన లక్ష్యం అన్నారు.ప్రజా ప్రస్థానం పాదయాత్ర మళ్లీ కొనసాగుతుందన్నారు.ఈ పాలేరు నియోజక వర్గంలోనే పాదయాత్ర కొనసాగుతుందన్నారు.4వేల కిలోమీటర్ల ప్రస్థానం ఇక్కడే పాలేరు గడ్డ మీదనే పూర్తి చేస్తా అన్నారు.పాలేరు గడ్డ వైఎస్సార్ బిడ్డకు అడ్డా అన్నారు.మీ వైఎస్సార్ గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని, ప్రతి వర్గాన్ని గుండెల్లో పెట్టుకున్న మహనీయుడు వైఎస్సార్ అని అన్నారు.మంచి నాయకుడు కాబట్టే మహా నాయకుడు అయ్యాడని, ముఖ్యమంత్రి అంటే వైఎస్సార్ అని అన్నారు. వైఎస్సార్ ప్రవేశ పెట్టిన పథకాలు ఈ దేశానికే ఆదర్శం అని పేర్కొన్నారు. రైతులకు విలువ తెచ్చింది వైఎస్?ఆరే అన్నారు.లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చింది వైఎస్?ఆర్? అని గుర్తు చేశారు.అనంతరం వైఎస్?ఆర్? జయంతి సందర్భంగా అభిమానుల మధ్య వైఎస్? షర్మిల కేక్? కట్? చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్?ఆర్టీపీ రాష్ట్ర నాయకులు పిట్ట శ్రీనివాసరెడ్డి, రామసహాయం సరేష్?రెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్?రెడ్డి,గడిపల్లి కవిత దరంసోతు రాము పాల్గొన్నారు.

కాళ్ళకల్ దేవాలయంలో.. చిట్కుల్ మహిపాల్ రెడ్డి పూజలు

హాజరైనఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎఫ్టిసి చైర్మన్ ప్రతాపరెడ్డి

మనోహరాబాద్, జూలై 8 (యదార్థవాది): మనోహరాబాద్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల పోరం అధ్యక్షులు సేవాదలం అధ్యక్షులు మనోహరాబాద్ గ్రామ సర్పంచ్, చిటుకుల మైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళ్ళకల్ బంగారం దేవాలయంలో పూజలతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు. జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎఫ్టిసి. చైర్మన్ ప్రతాపరెడ్డి ఎంపీపీ. కల్లూరి హరికృష్ణ రాజకీయ ప్రముఖులు పాల్గొని ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వీరాభిమానులు దారి పొడవున బాణాసంచ పేల్చుతూ పూలతో నీరాజనం పలికారు. ఆయనకు ఇష్టదైవం ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం శుభం గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన జన్మదిన సంబరాలను ఘనంగా ఏర్పాటు చేసినారు. గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు భారీ ఎత్తున పాల్గొని గజ మాలలతో పుష్ప గుచ్చాలతో శాలువాలతో సన్మానించారు. వివిధ రంగాలలో పని చేయుచున్న మహిళలు మహిపాల్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

జూలై 10న.. అంగన్వాడీల 36 గంటల ధర్నా

జిల్లా ఎస్పీకి సిఐటియు విజ్ఞప్తి

తిరుపతి, జూలై 8 (యదార్థవాది): అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం జూలై 10, 11 తేదీలలో తిరుపతి కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన 36 గంటల నిరసన కార్యక్రమానికి సహకరించాలని, నిర్బంధాన్ని ప్రయోగించవద్దని కోరుతూ జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి సిఐటియు నేతలు వినతిపత్రం సమర్పించారు. శనివారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఉపాధ్యక్షులు వి.నాగరాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. వాణిశ్రీ, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఆర్.లక్ష్మీలు ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అంగన్వాడీలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఐసీడీఎస్ పరిరక్షణ, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్పీకి వివరించారు. ప్రభుత్వ విధానాల వల్ల ధరలు పెరుగుతున్నాయని, వేతనాలు పెరగకపోవడం ఆందోళనకు ప్రధాన కారణంగా ఉందని తెలిపారు. 2017 నుంచి అంగన్వాడీలకు టీఏ బిల్లులు ఇవ్వడం లేదని, 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయమని చెప్పినా ఇంతవరకు రాష్ట్రంలో అమలు కాలేదని తెలిపారు. రక రకాల యాప్‌లు తెచ్చి పని భారం పెంచారని వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు వేలాది మంది మహిళలు వస్తున్న నేపథ్యంలో వారికి ఇబ్బందులు కలిగించవద్దని ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

చిరస్మరణీయుడు వై ఎస్ ఆర్

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి

బనగానపల్లె, జూలై 8 (యదార్థవాది): పేద ప్రజల గుండెల్లో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎప్పటికీ నిలిచిపోయే చిరస్మరీయుడని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి అన్నారు. మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గుండంశేషి రెడ్డి వైసీపీ కార్యకర్తలు నాయకులతో కలిసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి, వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్మరీయంగా నిలిచిపోయారని ఆయన ఆశయ సాధనకై ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడుగా గుర్తింపు తెచ్చుకున్నారని దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నారని గుండం శేషిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగ అధ్యక్షులు గుండం నాగేశ్వర్రెడ్డి, గుండం భాస్కర్ రెడ్డి, ఎస్టిఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు వెంకటరామిరెడ్డి, సచివాలయం కన్వీనర్ వెంకటనుబ్బారెడ్డి, మండ్ల భూపాల్ రెడ్డి, కాటసాని పుల్లారెడ్డి, సచివాలయ కన్వీనర్ వడ్డే వెంకటేష్, తెలుగు వెంకట గురువయ్య, జగదీశ్వర్ రెడ్డి, వైసీపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్

తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా

స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

సీనియర్ రిపోర్టర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించగలరు:

8500765666 / 7382765666

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
TEL TEL No.: 02022, PUBLISHED FROM: 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. Phone: 8500765666 / 7382765666 E-mail: yaadharthavaadhi@gmail.com